క్లుప్తంగా

భూముల కౌలు వేలం వాయిదా

అడ్డాకుల: మండలంలోని కందూర్ సమీపంలో రామలింగేశ్వరస్వామి ఆలయ భూముల కౌలం వేలం సోమవారం జరగాల్సి ఉన్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈఓ రాజేశ్వరశర్మ తెలిపారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల సూచనతో తిరిగి ఈనెల 7న వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గుబ్బడి గుచ్చతండాలో భారీ వర్షం



నవాబుపేట: మండలంలోని గుబ్బడిగుచ్చతండాలో ఆదివారం భారీ వర్షం పొలాలను నీటితో నింపింది. వర్షాకాలం మాదిరిగా కాల్వల్లో నీరు పారటం విశేషం

గాండ్ల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి



బాలానగర్: రాష్ట్రంలో గాండ్ల సంఘం ఏర్పాటై 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర స్థాయి ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు గాండ్ల పార్వతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గాండ్ల కులస్తులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, గానుగ మిషన్లను రాయితీపై అందించాలని, రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో గాండ్ల ప్రభాకర్, ప్రకాష్, గాండ్ల ప్రభులింగం, వీరప్ప, శివకుమార్, విశ్వనాథం, శైల, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయండి

భూత్పూర్: పట్టణంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని పోస్టాఫీసులో కేంద్రం ఏర్పాటు చేయగా నెల రోజులుగా మూత పడింది. పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో ఆధార్ కార్డులో పేర్లు, పుట్టిన తేదీ, చిన్న నాటి ఫొటో ఉండటంతో పైచదువుల కోసం దరఖాస్తు చేసుకోలంటే ఆధార్ కార్డులోని లోపాలను సవరించుకోవాల్సి ఉంటుంది. ఇందుకు గాను వివిధ గ్రామాలకు చెందిన వారితో పాటు పట్టణ ప్రజలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో రెండు ఆధార్ కేంద్రాలకు అనుమతి ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరి

మహమ్మదాబాద్: విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి భవిష్యత్‌ను ఇవ్వాలని పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నంచర్లలో ఓ ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంప్రదాయాలు, సంస్కృతిని నేర్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాఘవేందర్, ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వెలగని 'మన లవ్ జడ్చర్ల'



జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ సుందరీకరణలో భాగంగా పట్టణ వాసులు సెల్ఫీలు దిగేందుకు ఏర్పాటు చేసిన మన లవ్ జడ్చర్ల వెలగకుండా ఉంది. 44వ నంబర్ జాతీయరహదారిపై కావేరమ్మపేట మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ బోర్డు నిర్వహణ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. మున్సిపాలిటీ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్నా ఏపుగా మొక్కలు పెరిగి చూడటానికి వీలులేకుండా మారింది. లవ్‌సింబల్‌తో ఉన్న మన లవ్ జడ్చర్లలో లైట్లు వెలగటం లేదు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల ముందు దీనిని ఆదరా బాదరాగా ఏర్పాటు చేశారు. భూత్పూర్, మక్తల్ లాంటి చిన్న మున్సిపాలిటీల్లోనూ ఎంతో అందంగా లవ్‌భూత్పూర్, లవ్‌మక్తల్‌లను తీర్చిదిద్దారు. వాటర్‌ఫౌంటేన్‌లతోపాటు నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు లైటింగ్ ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ఆయా మున్సిపాలిటీల్లో ప్రజలు సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జడ్చర్లలో మాత్రం ఆ అవకాశం లేకుండా పోయింది. లైట్లు వెలగకపోవటంతో రాత్రిళ్లు అంధాకారంలో ఉండి పట్టణవాసులకు కనిపించకుండా పోతుంది. ఏపుగా మొక్కలు పెరిగి పగలు సైతం కనిపించకుండా మారుతుంది. అధికారులు స్పందించి మున్సిపాలిటీ బ్రాండ్‌గా ఏర్పాటు చేసిన మన లవ్ జడ్చర్ల వద్ద ఏపుగా పెరిగిన మొక్కలు తొలగించి లైట్లు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

అమరుల త్యాగంతోనే తెలంగాణ



మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

సాక్షి, నెట్‌వర్క్: అమరుల త్యాగంతోనే తెలంగాణ వచ్చిందని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

➡ మెప్మా కార్యాలయంపై పీడీ ఎంకేఐ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

➡ మహబూబ్‌నగర్ మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుధాశ్రీ, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఘన్సీ రామ్, రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుందర్‌రాజ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఏకో క్లబ్ ఆధ్వర్యంలో బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో జాతీయ జెండాను కోఆర్డినేటర్ గన్నోజి చంద్రశేఖర్ ఎగురవేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఇన్‌చార్జి చైర్మన్ కోరమోని వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

➡ జిల్లా కేంద్రంలోని యువజన, క్రీడాశాఖ కార్యాలయంలో డీవైఎస్‌ఓ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

➡ దేవరకద్ర మండలంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి, ఆచార్య జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని అధికారులు ఎగురవేశారు.

➡ కోయిల్‌కొండలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎమ్మార్సీ కార్యాలయాలతో పాటు, పాఠశాలలు, కళాశాలలో టీచర్లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కృష్ణయ్య, ఎంపీడీఓ కాశప్ప, తహసీల్దార్ మురళి, ఏఓ రాంపాల్, ఎంపీఓ నజీర్‌హైమద్ తదితరులు పాల్గొన్నారు.

➡ మహమ్మదాబాద్‌లో తహసీల్దార్, పోలీస్‌స్టేషన్ ఇతర కార్యాలయాలపై జాతీయ జెండాలను ఎగురవేశారు.

➡ నవాబుపేటలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, తహసీల్దార్ నాన్యానాయక్, ఎస్‌ఐ అభిషేక్‌రెడ్డి, నర్సింహచారి, రాజులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జేకే ట్రస్టు చైర్మన్ నర్సింహచారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు, గ్రామాభివృద్ధి కారకులు, పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

➡జడ్చర్లలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీ వైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య, కోర్టు వద్ద న్యాయమూర్తి లక్ష్మి జెండాను ఎగురవేశారు.

➡ రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సీనియర్ కానిస్టేబుల్ ఆనంద్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సుశీల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి జెండాను ఎగురవేశారు.

➡బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుపాజీ, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ కమల, వెలుగు కార్యాలయంపై ఎంపీఓ నాగరాజు, ఈజీఎస్ కార్యాలయంపై ఎంపీడీఓ శరత్‌చంద్ర బాబు జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.

➡ అడ్డాకుల, మూసాపేట మండలాల్లో ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద జెండాలను ఎగురవేశారు.

➡ భూత్పూర్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కేసీ రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వెన్నల జెండాను ఎగరవేశారు.

➡ మిడ్జిల్ మండలంలో పంచాయతీ కార్యాలయంపై జేడీపీ వెంకటేష్, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజునాయక్ జెండాను ఆవిష్కరించారు.

➡ చిన్నచింతకుంట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రాజేష్ ఖన్నా, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం విష్ణుచారి జెండా ఎగరవేశారు.

➡ హన్వాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాల్‌రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిష్టయ్యనాయక్ పతాకావిష్కరణ చేశారు.



జెండాను ఎగరవేస్తున్న డీవైఎస్‌ఓ శ్రీనివాస్



పెద్దమునగల్‌ఛేడ్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద..



మిడ్జిల్‌లో..

పీయూ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: యూనివర్సిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం యూనివర్సిటీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఉషా పథకం కింద పీయూకి రూ.వంద కోట్లు కేటాయించినందున సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ డా.ఎస్.చంద్రకిరణ్, డా.బషీర్‌అహ్మద్, జేడీ అంకం భాస్కర్, ఈసీ సభ్యుడు డా.కిశోర్, చీఫ్ సూపరింటెండెంట్ రవీందర్, అధ్యాపకులు డా.నాగం కుమారస్వామి, అర్జున్‌కుమార్, భూమయ్య, ప్రభాకర్‌రెడ్డి, పీఆర్‌ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీయూ రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి

ప్రజాపాలనలో ఉద్యమకారులకు సముచితస్థానం

స్టేషన్ మహబూబ్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో తెలంగాణ ఉద్యమకారులకు సముచితస్థానం ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షుడు సత్తూరు చంద్రకుమార్‌గౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత్రి సోనియగాంధీ ఈ ప్రాంత ప్రజల కష్టాలను చూసి చలించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి 60 ఏళ్ల కలను సాకారం చేశారని గుర్తుచేశారు. పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత ఆమెకే దక్కిందని తెలిపారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తుందని, వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, ఏపీ మిథున్‌రెడ్డి, సీజే బెనహర్, ఎన్‌పీ.వెంకటేష్, వసంత, బెక్కరి అనిత, అన్వర్‌పాష, రాజేశ్వర్‌రెడ్డి, అజ్మత్‌అలీ, నయీమొద్దీన్, అవేజ్, చంద్రశేఖర్, సుభాష్‌ఖత్రి, వెంకటలక్ష్మి, అలీ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములమవుదాం

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): పోరాడి సాధించుకున్న రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములమవుదామని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం టీఎన్‌జీఓ భవన్‌పై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన అన్ని వర్గాల ప్రజలతో పాటు, రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు అనేక పోరాటాలు చేశారని, ఉద్యోగాలను లెక్క చేయకుండా 42 రోజుల పాటు సకల జనుల సమ్మె చేసినట్లు తెలిపారు. ఉద్యమంలో ఉద్యోగులు పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో చంద్రనాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, కృష్ణమోహన్, దామోదర్, వెంకట్‌రాంరెడ్డి, రవీంద్రనాథ్, దివ్య, యాదయ్య, కృష్ణకుమార్‌గౌడ్, ప్రియాంక, సాయిలుగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎన్‌జీఓ నాయకులు

నీళ్లు, నిధులు, నియామకాల కోసమే..

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి బాల కిషన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక ఆపార్టీ కార్యాలయంలో ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్, విల్సన్, చాన్‌బాషా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్, పవన్‌కుమార్‌రెడ్డి, గోపాల్, రాములు, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం వద్ద..



దేవరకద్రలో..



కోయిల్‌కొండ ఎమ్మార్వోలో..



జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



నవాబుపేటలో..



జడ్చర్లలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



రాజాపూర్ మండల కేంద్రంలో..



బాలానగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద..



చిన్నచింతకుంట తహసీల్దార్ కార్యాలయం..

లాభాలో బాటలో పాలమూరు అర్బన్ బ్యాంక్

స్టేషన్ మహబూబ్‌నగర్: ది పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తున్నట్లు చైర్మన్ కృష్ణయ్య తెలిపారు. 26వ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ రూ.2,49,06,302 లాభాలు ఆర్జించినదని, ఇది గత ఏడాది కంటే రెండింతలని తెలిపారు. ఈ శుభసందర్భంగా వాటాదారులకు 25 శాతం డివిడెండ్ ఇవ్వాలని నిర్ణయించామని సీనియర్ వైస్ చైర్మన్ ధర్మాపురం కుమారస్వామి ప్రకటించారు. రాష్ట్రంలో 25శాతం డివిడెండ్ ఇచ్చిన ఏకైక కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మనదేనని అన్నారు. సీఓఈ రాచూరి రాజేందర్ వచ్చే 2023–24 సంవత్సరానికిగాను జమ అయిన ఖర్చుల వివరాలను సమావేశంలో వివరించగా సభ్యులందరూ ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ గుండ్ల కష్టయ్య, డైరెక్టర్లు కలకొండ సూర్యనారాయణ, పుల్లా శ్రీనివాసులు, ముట్పూర్ రవీందర్, అచోలి కృష్ణయ్య, దోమ దశరథ్, కండే కుమారస్వామి, వాటాదారులు, బ్యాంక్ మేనేజర్ కొక్కుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ కృష్ణయ్య

క్రీడారంగానికి రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి



గెలుపొందిన చిన్నారులతో ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లాలో క్రీడారంగానికి రాజేంద్రప్రసాద్ చేసిన సేవలు ఎనలేనివని పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో ఆదివారం రాజేంద్రప్రసాద్ (తోటరాజు) వర్ధంతి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా ఒలింపిక్, అథ్లెటిక్స్, సాఫ్ట్‌బాల్ క్రీడా సంఘాలకు రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి క్రీడాభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారని గుర్తుచేశారు. అంతకుముందు రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో చిన్నారులకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి ఎస్.శ్రీనివాస్, శరత్‌చంద్ర, రాజేంద్రకుమార్, నర్సింహ, బాల్‌రాజు, వడెన్న, దామోదర్‌రెడ్డి, సుభాష్, సాయిలు, సునీల్, సాధిక్, ఖలీల్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక రాజేంద్రనగర్‌లోని వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ యువజన సంఘం అధ్యక్షుడు సతీష్‌కుమార్, జ్ఞానేశ్వర్, రాజశేఖర్, మూర్తి, శ్రీరాంగౌడ్, శ్రీనివాసరాజు, శ్రీనివాస్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గెలుపుపై బీఆర్‌ఎస్ సంబరాలు



మిడ్జిల్‌లో బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మిడ్జిల్: మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి గెలుపొందడంపై నాయకులు మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పాండు యాదవ్, ఎంపీపీ సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నర్సింహులు, రవీందర్‌రెడ్డి, అనంతయ్య, గోపాల్‌గౌడ్, రాజు, రవి, రంజిత్, రఘువీర్, హన్మంత్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రాజాపూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. అధికార పార్టీ నాయకులు రూ.లక్షలు పంచినప్పటికీ న్యాయం గెలిచిందని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కప్పేరిబచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మహిల్‌రెడ్డి, రమేష్‌నాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లో సంబరాలు చేశారు. బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సింహ, సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, సుజాత, కొండయ్య, చంద్రశేఖర్, రాజు ఉన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డికి సన్మానం

బాలానగర్: మండల కేంద్రంలో పాలమూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని బీఆర్‌ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, తిరుపతి, గోపినాయక్, బాలునాయక్ పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు స్థానిక వివేకానందచౌరస్తాలో సంబరాలు చేశారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, ఎంపీటీసీ రవికిరణ్, రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్: పట్టణంలోని చౌరస్తాలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తూ పటాసులు కాల్చారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, మహ్మద్ సాధిక్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



రాజాపూర్‌లో..



అడ్డాకులలో..



కోయిల్‌కొండలో..